మతోన్మాదులను ఓడించాలి

చిక్కడపల్లి, జూలై 31: వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి అధ్యక్షతన బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'మతోన్మాదం– సెక్యులరిజం'పై వామపక్ష పార్టీల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ.. మతోన్మాదులను ఓట్లపరంగా ఓడించడం తాత్కాలికమేనని, సైద్ధాంతికంగా ఓడించాలని సూచించారు. మతోన్మాద ప్రమాదంపై చేస్తున్న ప్రచారం తటస్తులు, మతోన్మాద అనుకూల వ్యక్తుల వద్దకు వెళ్లే భాషను ఉపయోగించాలన్నారు. సెక్యులరిజాన్ని నిర్దిష్ట రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజల్లో మతసామరస్యాన్ని పెంచే, ద్వేషభావాన్ని తగ్గించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డీజీ నర్సింహారావు మాట్లాడుతూ.. సెక్యులరిజం పరిరక్షణ ఏ ఒక్క పార్టీతో, వామపక్ష పార్టీలతో సాధ్యం కాదన్నారు. ఇందు కోసం విశాలమైన మతోన్మాద వ్యతిరేక వేదిక అవసరమని చెప్పారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లాల్లోనూ సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని చర్చ నీయాంశంగా చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సీపీఎం నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, సీపీఐ(ఎంఎల్) మాస్లైన్, సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా BANK OF BARODA

POSSESSION NOTICE

WHERE AS The undersigned being the Authorized Officer of Bank of Baroda under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest (Enforcement) Act, 2002 (SARFAESI) and in exercise of powers conferred under section 13(12) read with rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 issued a **Demand Notice Dated 04.05.2024** calling upon the borrowers/guarantors to repay the amount mentioned in the notice aggregating **Rs. 83,95,235/- (Rupees Eighty Three Lacs Ninety Five Thousand Two Hundred Thirty Five only) + Interest + other expenses minus recovery if any** within 60 days from the date of the receipt of said notice. The Partners / guararitors / mortgagers

Borrower : M/s. Jansat Labs Pvt Ltd Plot No 135B, First Floor, Aleep Industrial Estate Gajularamaram, Quthbullapur Mandal, Hyderabad - 500055

Director: 1. Mr. Raju Pokalkar Ushako S/o Mr. Babulal Pokalkar Ushake H No 5-109/25, Radha Nagar, Opp to JRC Convention Shaikpet, Rai Durg, Serilingampally, Hyderabad - 500008

2. Mr. Ramakrishna Goulikar, S/o Mr. Ashok Kumar Goulikar, H No.10-06-133, 1st Lancer Road Ahmed Nagar, Humayun Nagar, Asif Nagar, Hyderabad - 500028

Guarantor: 1. Mrs. Mamatha Pokalkar Ushake W/o Mr. Raju Pokalkar Ushake H.No:5-109/25, Radha Nagar Opp to JRC Convention Shaikpet, Rai Durg, Serilingampally, Hyderabad 500008

2. Mrs. Goulikar Janaki Bai Wio Mr. Goulikar Sathyanarayana H No 10-06-133, 1st Lancer Road Ahmed Nagar, Humayun Nagar, Asif Nagar, Hyderabad - 500028.

having failed to repay the amount, notice is hereby given to the borrower / guarantors and the public in general that the undersigned has taken **Symbolic Possession** of the property described herein below in exercise of powers conferred on him/her under Sub-Section (4) of section 13 of the Act read with rule 8 of the Security Interest (Enforcement) Rules, 2002 on this the **26th Day of July of the year 2024.** The Borrowers attention is invited to the provision of sub-section (8) of Section 13 of the Act, in respect of time available, to redeem the secured assets. The Partners and guarantors in particular and the public in general are hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the **Bank of Baroda, RO-TELN. A S Rao Nagar Branch for an amount of Rs. 83,95,235/- (Rupees Eighty Three Lacs Ninety Five Thousand Two Hundred Thirty Five only) + Interest + other expenses minus recovery if any.**

Description of the Immovable Property

1. EM of residential house having D No 10-05-78 to 10-5-80 admeasuring land area of 242 Sq Yards or 203.23 Sq. Mtrs situated at Ahmednagar, Nai Basti first Lancer Road, masabtank, Hyderabad, Rangareddy, Telangana.

Boundaries as per sale deed :
North: House of Zulfiqar Baig
South: 40 Wide Road
East: H.No 10-5-74/1
West: H No 10-5-84

2. EM of open Plot No. 25 admeasuring 227 sq Yards in Sy No 56,58,89 and 68 in Ananthadas Patel Estate Colony of Saheb Nagar Kalan Village, Under ward No. 5 Block No 5, LB Nagar Municipality, Hayath Nagar, Mandal, Rangareddy. Telangana

Boundaries as per sale deed
North: 40 Wide Road
South: Open Neighbours Land
East Open Neighbours Land Land
West: Open Plot No. 28

Date: 31/07/2024
Place: A S Rao Nagar — Authorized Officer

ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, జూలై 31: ఉరేసుకొని ఓ విద్యార్థిని మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన నీలపు శంకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి కొంత కాలం కిందట నగరానికి ఉపాధి కోసం వచ్చాడు. గుండ్లపోచంపల్లిలో ఉంటున్నాడు. అతడి కూతురు సంగీత(18) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా.. ఇద్దరు కుమారులు సాయి నాథ్ కుమార్, శ్రీసాయి స్కూల్‌కు వెళ్తున్నారు. బుధవారం ఉదయం సంగీత కడుపునొప్పిగా ఉన్నదని కళాశాలకు వెళ్లలేదు. తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగా.. ఇద్దరు తమ్ముళ్లు స్కూల్‌కు వెళ్లారు. దీంతో ఇంట్లో సంగీత ఒక్కతే ఉన్నది. శ్రీసాయి మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి రాగా.. ఇంట్లో బెడ్‌రూంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని వేలాడుతూ కనిపించింది. తిరిగి స్కూల్‌కు వెళ్లి.. టీచర్‌తో తన తండ్రికి ఫోన్ చేయించి సమాచారమిచ్చాడు. హుటాహుటిన తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారు వచ్చి కిందకు దించగా.. అప్పటికే చనిపోయి ఉంది. మృతురాలి తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ షాపులపై డీసీఏ దాడులు

నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు ముద్రించిన ఔషధాలు సీజ్

సిటీబ్యూరో, జూలై 31 (నమస్తే తెలంగాణ): ఈ ఔషధాలు వాడితే పలానా రోగాలు నయమవుతాయంటూ నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు ముద్రించిన ఔషధాలను విక్రయిస్తున్న మెడికల్ షాపులపై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు జరిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన ఈ దాడుల్లో పలు రకాల ఔషధాలను సీజ్ చేశారు. డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఈ మందు.. ఈ వ్యాధిని నయం చేస్తుందంటూ.. కొంతమంది ఔషధాలపై ప్రకటనలు ముద్రిస్తున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. డ్రగ్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ చట్టం– 1954 ప్రకారం ఔషధాలపై చికిత్స పేరుతో ప్రకటనలు జారీచేయడం నేరమన్నారు. ఈ విధంగా ప్రకటనలు చేస్తే ఆరు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉన్నదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఫార్మా కంపెనీలు పలు రకాల ఔషధాలపై ప్రకటనలు జారీ చేస్తున్నట్లు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు జూలై 30, 31తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు మెడికల్ షాపులపై దాడులు జరిపారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా, జిల్లెలగూడ, సరూర్‌నగర్, సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రాపురం, సూర్యపేట, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న పలు మెడికల్ షాపులపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో 'పానియన్' ఆయుర్వేదిక్ మాత్రలు, అశ్వగంధారిస్టా ఆయుర్వేధిక్ టానిక్, శ్రీశ్రీ తత్వ మహాత్రిఫలద్య గ్రితం, పల్లేరు కాయల పౌడర్, ప్రోస్విన్ యూనానీ మాత్రలను సీజ్ చేశారు. ఈ మేరకు సంబంధిత ఔషధ తయారీ కంపెనీలకు నోటీసులు జారీచేశారు.

పెండ్లయిన యువకుడి ప్రేమాయణం

బెదిరించిన ప్రియురాలు.. భయంతో ఆత్మహత్య

ప్రియురాలితో ఫోన్ మాట్లాడుతూ భార్యకు దొరికిన భర్త

తనను దూరం పెడితే చనిపోతానంటూ బెదిరించిన ప్రియురాలు

భయంతో యాసిడ్ తాగి ఆత్మహత్య చేసుకున్న భర్త

వెంగళరావునగర్, జూలై 31: సాఫీగా సాగిపోతున్న సంసారంలో ప్రవేశించిన మూడో మనిషితో ఆ కుటుంబంలో కలతలు మొదలయ్యాయి. ఇంట్లో ఇల్లాలు ఉన్నప్పటికీ.. బయట ప్రియురాలితో చాటుమాటుగా ప్రేమాయణం సాగించిన ఓ యువకుడు తన ప్రాణాల మీదికి తెచ్చుకున్నాడు. భార్య, ప్రియురాలి మధ్య నలిగిపోయిన అతడు చివరకు బలవన్మరణానికి పాల్పడ్డాడు. మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రహ్మాత్ నగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్‌కు చెందిన కె.రమేశ్ (35) ఓ యువతిని ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. రమేశ్ కారు డ్రైవర్. ఇటీవల మరో యువతితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. భార్యా పిల్లలు ఉన్నప్పటికీ ప్రియురాలిని కలుస్తున్నాడు.

రమేశ్ ప్రియురాలితో ఫోన్ మాట్లాడుతూ భార్యకు దొరికిపోయాడు. భార్య నిలదీయడంతో ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. ఆ తర్వాత.. తనను దూరం పెడితే ఆత్మహత్య చేసుకుంటానంటూ ప్రియురాలు వీడియోలు పంపింది. భయపడిన రమేశ్ మంగళవారం ఇంట్లోని బాత్రూమ్‌లో ఉన్న యాసిడ్ తాగి పడిపోయాడు. దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. బలవన్మరణానికి పాల్పడ్డ రమేశ్ మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

రేవ్ పార్టీ నిందితుల కౌన్సెలింగ్‌లో ఆబ్కారీ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

సిటీబ్యూరో, జూలై 31 (నమస్తే తెలంగాణ): పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అన్నారు. ఇటీవల మాదాపూర్ రేవ్ పార్టీలో పట్టుబడిన 20 మందిలో ఆరుగురిపై కేసులు నమోదు చేయగా.. మిగిలిన వారు విద్యార్థులున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారికి తల్లిదండ్రుల సమక్షంలో బుధవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పిల్లలను పాఠశాలలు, కళాశాలలకు పంపడం, వారి చదువుపై దృష్టి పెట్టడమే కాకుండా వారి ప్రవర్తన, కదలికలపై కూడా పర్యవేక్షణ ఉంచాలన్నారు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు.. ఏం చేస్తున్నారు.. ఎవరితో స్నేహం చేస్తున్నారు.. వంటి వాటిపై తల్లిదండ్రులు ఓ కన్నేసి పెట్టాలన్నారు. పిల్లల ప్రవర్తనలో గాని, మాటల్లో గాని తేడా కనిపిస్తే వెంటనే అప్రమత్తమై వారిని సన్మార్గంలో పెట్టే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే పిల్లలు పోలీస్‌స్టేషన్లు, జైలు, కోర్టు మెట్లు ఎక్కాల్సిన అవసరం రాదన్నారు.

ఫోర్జరీ పత్రాల కేసులో నలుగురు జీహెచ్ఎంసీ అధికారుల అరెస్ట్

బండ్లగూడ, జూలై 31: ఫోర్జరీ పత్రాల కేసులో నలుగురు జీహెచ్ఎంసీ అధికారులను రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పిల్లర్ నంబర్ 213 నుంచి కిస్మత్‌పూర్ గ్రామానికి వెళ్లే దారిలో 150 అడుగుల రోడ్డు నిర్మించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే, ఈ రోడ్డు ఉప్పర్‌పల్లి సర్వే నంబర్ 43, 44, 45లో నుంచి వెళ్తోంది. ఇదిలా ఉండగా.. నిందితులు ముకరాం ఖాన్, అశ్వక్, ముక్తా ఖాదీర్ రోడ్డు విస్తరణలో పోయే స్థలం తమదేనంటూ నకిలీ పత్రాలను సృష్టించి, టీడీఆర్‌లను తీసుకున్నారు. ఇందుకు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ సిటి ప్లానర్ కృష్ణమోహన్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ మహ్మద్ కబీరుల్లాఖాన్, డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్వేయర్ దీపక్‌కుమార్ సహకరించారు. అసలు భూమి యజమానులు తమకు జరిగిన మోసంపై పోలీసులతో పాటు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా.. అసలు విషయం బయట పడింది. నిందితులకు సహకరించిన జీహెచ్ఎంసీ అధికారులను బుధవారం పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

నచ్చిన వారికే కాంట్రాక్టు.. నచ్చకపోతే టెండరే రద్దు

ఓపెన్ టెండర్‌లో నచ్చని వారు 'ఎల్1'గా ఎంపిక.. టెండర్ రద్దు

20 రోజులుగా పెండింగ్‌లో పెట్టి రద్దు చేస్తూ లేఖ విడుదల

విద్యుత్ శాఖలో కాంట్రాక్టు పనుల్లో అవినీతి ఆరోపణలు

ఉన్నతాధికారుల తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామంటున్న కాంట్రాక్టర్లు

కీసర డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం

సిటీబ్యూరో, జూలై 31(నమస్తే తెలంగాణ): తాము అనుకున్న వ్యక్తికి ఓపెన్ ఆన్‌లైన్ టెండర్‌లో కాంట్రాక్టు దక్కకపోవడంతో ఆ టెండర్‌నే రద్దు చేశారు. నిబంధనలకు అనుగుణంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి 'ఎల్1' కాంట్రాక్టర్‌ను ఎంపిక చేసి.. 20 రోజులుపాటు పెండింగ్‌లో పెట్టి, ఆ తర్వాత సాఫీగా పైఅధికారుల ఆదేశాల మేరకు అంటూ.. ఆ టెండర్‌నే రద్దు చేశారు. రద్దు చేసిన లేఖను టెండర్‌లో పాల్గొన్న కాంట్రాక్టర్లకు పంపించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ హబ్సిగూడ సర్కిల్‌లోని కీసర డివిజన్‌లో జరిగిన టెండర్ల రద్దు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో ఉన్నతాధికారులు కొందరు కాంట్రాక్టర్లకు మేలు చేసేలా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

రూ.15లక్షల పనులకు ఓపెన్ టెండర్

కీసర డివిజన్ పరిధిలోని కీసర ఆపరేషన్ సెక్షన్‌లో డీటీఆర్(డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు) ఎల్‌టీ, హెచ్‌టీ లైన్లు, ఇతర అనుబంధ పనులు చేపట్టడం, కొత్తగా అమర్చడం.. వంటి పనులు చేపట్టేందుకు నమోదిత కాంట్రాక్టర్ల నుంచి సీల్డ్ టెండర్లను ఆన్‌లైన్‌లో జూన్ 14న పిలిచారు. అయితే, జూన్ 27వ తేదీ వరకు గడువు ఇవ్వడంతో సుమారు రూ.15 లక్షల విలువ చేసే ఈ కాంట్రాక్టు పనులను చేపట్టేందుకు అర్హులైన కాంట్రాక్టర్లు టెండర్‌లో పాల్గొన్నారు. ఈ టెండర్‌లో పాల్గొన్న వారిలో విఘ్నేశ్వర ఎలక్ట్రికల్స్, లాస్య శ్రీఎలక్ట్రికల్స్, విజయలక్ష్మి ఎలక్ట్రికల్స్, మౌనిక ఎలక్ట్రికల్స్, దుర్గాశ్రీ ప్రాజెక్టులు ఉండగా, అందులో 28శాతం లెస్‌తో బిడ్ దాఖలు చేసిన కూకట్‌పల్లికి చెందిన విఘ్నేశ్వర ఎలక్ట్రికల్స్ ఎల్1గా నిలిచింది. టెండర్ నిబంధనల ప్రకారం కాంట్రాక్ట పనులను ఎల్1గా నిలిచిన కాంట్రాక్టు సంస్థకు ఇవ్వాల్సి ఉండగా, దానిని ఆకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని డీఈ ఆపరేషన్స్(కీసర డివిజన్) ఉన్నతాధికారి రద్దు చేసిన ఓ లేఖను కాంట్రాక్టర్లకు పంపించారు. దీంతో ఈ విషయం సర్కిల్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. తమకు నచ్చిన కాంట్రాక్టర్ల కోసం ఉన్నతాధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కాంట్రాక్టర్లు ఆరోపణలు చేస్తున్నారు. టెండర్ల రద్దుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు.

చెప్పినట్లు వినే కాంట్రాక్టర్లకే పనుల అప్పగింత..

హబ్సిగూడ ఎస్ఈ (సూపరింటెండెంట్)పరిధిలోని కీసర డివిజన్‌లో మొత్తం 7 సెక్షన్‌లు ఉన్నాయి. ఇందులో కీసర, ఘట్‌కేసర్, నాగారం, దమ్మాయిగూడ, మేడిపల్లి, పీర్జాదిగూడ, బాలాజీనగర్ సెక్షన్‌లు ఉన్నాయి. ఈ సెక్షన్‌ల పరిధిలో టీజీఎస్‌పీడీసీఎల్‌కు సంబంధించిన పనులు నిర్వహించాలంటే గుర్తింపు పొంది, సంస్థలో నమోదైన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లకే ఎంపిక చేసిన పనులను అప్పగించాల్సి ఉంటుంది. ఇక్కడే ఉన్నతాధికారులైన ఎస్ఈ, డీఈలు, ఏడీఈలు తమకు అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్లను ఎంపిక చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కీలకం కావడంతో వారు చెప్పినట్లు వినే కాంట్రాక్టర్లకే పనులు అప్పగిస్తూ అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కీసర డివిజన్ పరిధిలో రూ.15లక్షలతో చేపట్టే పనులకు 28 శాతం తక్కువ మొత్తంలో టెండర్ వేసిన ఎల్–1 కాంట్రాక్టర్‌కు పనులను అప్పగించకుండా, 20 రోజుల పాటు పెండింగ్‌లో పెట్టి టెండర్ రద్దు చేయడం వెనుక చాలా అవినీతి జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.

టెండర్‌పై క్లారిటీ కోసం లేఖ రాశాం: డీఈ

కీసర సెక్షన్ పరిధిలో విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు నిర్వహించేందుకు జూన్ 14న టెండర్లు పిలిచాం. జూన్ 27వ తేదీ వరకు విధించిన టెండరు గడువు ముగిసిన తర్వాత తక్కువ మొత్తానికి కోట్ చేసిన కాంట్రాక్టర్‌ను ఎల్1గా ఎంపిక చేశాం. కాగా, దీనిపై హబ్సిగూడ సర్కిల్ ఎస్ఈ నుంచి అభ్యంతరాలు ఉండటంతో దానిపై స్పష్టత కోసం టెండర్‌ను రద్దు చేస్తూ జూలై 20న నిర్ణయం తీసుకున్నాం. రద్దు చేసిన టెండర్‌ను మళ్లీ పిలిచి నిబంధనల ప్రకారమే వ్యవహరించి తక్కువ కోట్ చేసిన కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తాం. ఈ టెండర్‌ను రద్దు చేయడంలో ఎలాంటి అవినీతికి ఆస్కారంలేదని కీసర డివిజన్ ఆపరేషన్స్ డీఈ వెంకటేశ్వర్లు వివరణ ఇచ్చారు.

దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్‌లో కుళ్లిన ఆహార పదార్థాలు

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

రెస్టారెంట్‌లో బయటపడ్డ కుళ్లిన ఆహార పదార్థాలు

పీర్జాదిగూడ, జూలై 31: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్‌లో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారి దేవేందర్ నేతృత్వంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్‌లోని వివిధ ఆహార పదార్థాలను పరిశీలించగా.. ఫ్రిడ్జిలో నిల్వ ఉన్న కుళ్లిన మాంసాహార పదార్థాలు, కిచెన్‌లో చికెన్, చేపలు.. పాచిపోయిన ఇతర ఆహార పదార్థాలు కనిపించాయి. ఈ ఆహార పదార్థాలను సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. పరీక్షల నిమిత్తం ఆహార పదార్థాల శాంపిల్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆహార పదార్థాల ప్రమాణాలు పాటించకుండా కలుషిత పదార్థాలను విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో జీహెచ్ఎంజీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజర్‌కు దేహశుద్ధి

పాఠశాలకు వెళ్లే బాలికలను వేధిస్తున్న పోకిరీ

పట్టుకుని చితకబాదిన ప్రజలు

నిందితుడు జార్ఖండ్ వాసిగా గుర్తించిన పోలీసులు

వెంగళరావునగర్, జూలై 31: పాఠశాలకు వెళ్లే బాలికలను వెంబడించి వేధిస్తున్న ఓ పోకిరీని జనం పట్టుకొని దేహశుద్ధి చేశారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. పాఠశాలకు వెళ్లే బాలికలను ఓ పోకిరీ రోజూ వెంబడించి, వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని ఓ బాలిక తన కుటుంబసభ్యులకు చెప్పింది. రహ్మత్‌నగర్‌లోని కార్మికనగర్ ఆటో స్టాండ్ వద్ద బాలికలను వేధిస్తున్న పోకిరీని స్థానికులతో కలిసి పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఆ తర్వాత మధురానగర్ పోలీసులకు అప్పగించారు. ఆ పోకిరీ జార్ఖండ్ వాసిగా గుర్తించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బుల్లితెర నటుల బర్త్‌డే పార్టీలో మద్యం

ఘట్‌కేసర్‌లోని ఓ రిసార్ట్‌పై అధికారుల దాడులు

ఇద్దరిపై కేసు నమోదు

సిటీబ్యూరో, జూలై 31 (నమస్తే తెలంగాణ)/ఘట్‌కేసర్: ఆబ్కారీ శాఖ అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీలో పెద్ద ఎత్తున మద్యం వినియోగించడంతో సమాచారం అందుకున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు ఘట్‌కేసర్‌లోని కాంటెనెంటల్ రిసార్ట్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో 3 బాలంటైన్స్ విస్కీ బాటిళ్లు, 5 అబ్సోలట్ సిట్రాన్ వోడ్కా బాటిళ్లు, బ్లాక్ లేబుల్ విస్కీ బాటిల్, 11 బడ్వైజర్ బీర్ బాటిళ్లు, 19 బ్రీజర్ బాటిళ్లను సీజ్ చేశారు. అధికారుల కథనం ప్రకారం.. బుల్లితెర నటుడు, బిగ్‌బాస్ ఫేమ్ ఘట్‌కేసర్‌లోని కాంటినెంటల్ రిసార్ట్‌లో మంగళవారం పుట్టినరోజు వేడుకలు నిర్వహించాడు. ఈ వేడుకల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి లేకుండా పెద్ద ఎత్తున మద్యం వినియోగించారు. సమాచారం అందుకున్న ఆబ్కారీ శాఖ అధికారులు ఆ రిసార్ట్‌పై దాడులు జరిపి, నిర్వాహకుడు షేక్ సుభానీ, రిసార్ట్ యజమాని సుధీర్‌పై కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్కాజిగిరి, జూలై 31: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. మచ్చబొల్లారం సెలెక్ట్ టాకీస్ వద్ద మంగళవారం గుర్తు తెలియని ఓ వ్యక్తి పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కొన ఊపిరితో ఉన్న అతడిని దవాఖానకు తరలిస్తుండగా.. మార్గమధ్యంలోనే మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

మల్కాజిగిరి, జూలై 31: అప్పుల బాధలు భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అల్వాల్ ఎస్సై అంబిక కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లా దొమ్మాటకు చెందిన స్వామి(30) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి.. అంజనాపురి కాలనీలో ఉంటూ కారు డ్రైవింగ్ చేస్తున్నాడు. ఇటీవల పనులు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో అప్పులు చేశాడు. అప్పులు ఎక్కువ కావడంతో మానసికంగా కృంగిపోయి.. ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

ఆద్రాస్‌పల్లిలో హత్యాయత్నం..

ఐదుగురి అరెస్టు, రిమాండ్

శామీర్‌పేట, జూలై 31 : హత్యాయత్నం కేసులో ఐదుగురిని శామీర్‌పేట పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ కథనం ప్రకారం.. ఆద్రాస్‌పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి ఇరువర్గాలు కత్తులతో ఒకరిపై ఒకరు దాడులకు దిగిన విషయం తెలిసిందే. ఆ కేసులో ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు.. హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులోని ఐదుగురు నిందితులు జీడి నర్సింహ, జీడి మల్లేశ్, జీడి జనార్దన్, జూపల్లి నాగరాజు, ఠాత్రే అర్జున్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

WATER PROOFING

★ Sree Water Proofing: బిల్డింగ్, శ్లాబ్, న్యూ బాత్‌రూమ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంపు, క్రాక్ ఫిల్లింగ్, కెమికల్ కోటింగ్ ఎనీ లీకేజ్ బ్రాండెడ్ కెమికల్స్‌తో చేయబడును. 8497946475. NT-326046

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో వి